# దేవుడుంటూ వేరేలేదు

కవిత

తూర్పు దిక్కున సూర్యుడు పద్మవ్యూహంలా తనను కమ్ముకున్న మేఘాలను కొద్దిగా ఛేదించుకుని అమాయకంగా భూలోకం వైపు చూస్తున్నాడు.

మూడు రోజుల క్రితం మొదలైన తుఫాను అప్పుడే కొద్దిగా శాంతించింది. యిళ్ళు కూలిపోయినవారు, సజీవంగా యిళ్ళల్లోను, నీటిలోను ప్రాణాలు కోల్పోయిన శవాలు దిక్కులేని అనాథల్లా కొట్టుకుపోతున్నాయి. తుఫాను సృష్టించిన బీభత్సానికి అనేక విధాల బలై గోడు గోడున విలపిస్తూ ఎవరి గొడవలో వారున్నారు.

గంటనుండి చంద్రి గుడి అరుగుమీద కూర్చున్నది. ఆకలితో పేగుకి అంటిన కడుపుని బాధగా తడుముకుంది.

సూర్య కిరణాలు వాడిగా భూమిని తాకేకొద్దీ చంద్రిలోని ఆకలి బాణాలై దాని పేగుల్ని చీల్చుతున్నాయి.

ఆకలి, దరిద్రం నిత్యం దానికి సహవాసమైయాయి రెండేళ్ళనుంచి. దానికి పెద్ద పెద్ద కోరికలు లేవు. తన యిద్దరి బిడ్డలకు, తనకు పట్టెడు మెతుకులు చాలు. తమ జీవితాలు ఈ ఆకలిలోటు లేకుండా వెళ్ళమారితే చాలని చంద్రి రోజుకు పదిసార్లయినా భగవంతుడికి మొక్కుకుంటుంది.

రెండేళ్ళకు ముందు చంద్రికి మొగుడుగా రంగడు తృప్తికరమైన జీవితాన్నే చూపించాడు. వాడు రిక్షా లాగుతుంటాడు. ఏ విధమైన దురలవాట్లు లేవు వాడికి.

చంద్రిది, రంగడిది మనసులు కలిసిన వివాహం. రంగడికి యిచ్చి పెళ్ళి చేసేందుకు చంద్రి పెద్దలకు ఏమాత్రం యిష్టంలేదు. ఆచారంగాని, కట్టుబాట్లుగానీ రంగడి వంశానికి తమ వంశానికి నక్కకి నాగలోకానికి వున్నంత తేడా వున్నాయని చంద్రి తరపువారి అభిప్రాయం.

శ్రీ కృష్ణుడు రుక్మిణిని ఎత్తుకొచ్చి వివాహమాడినట్లుగా రంగడు చంద్రిని ఎవరి సహాయము ప్రమేయము లేకుండానే అర్ధాంగిగా చేసుకున్నాడు.

చంద్రికి, రంగడికి వారి వారి పెద్దలతోను, ఆచారాలతోను, కట్టుబాట్లతోను సంబంధాలు తెగిపోయాయి. యిరువైపులవారు యిద్దరిని వెలివేశారు.

ఊరికి దూరంగా గుడికి దగ్గరగా గుడిసె వేసుకుని సంసారాన్ని ప్రారంభించారు. వారి ప్రేమ కథ విన్న ఆలయ పూజారి రామశాస్త్రిగారు జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల అని తెలిసినవాడు కావడంతో చంద్రిని, రంగడిని నిండు మనుస్సుతో ఆశీర్వదించారు.

కొద్ది సంవత్సరాలు వారి జీవితం పచ్చని వసంతాల్ని చవిచూసింది. యిద్దరి బిడ్డలకు తండ్రైన తరువాత రంగడు ఓ లారీ ప్రమాధంలో శాశ్వత విశ్రాంతి తీసుకున్నాడు. అప్పటినుంచి ప్రారంభమైయాయి చంద్రిపాట్లు. ఆ యింట్లో ఈ యింట్లో పాచిపని చేసుకుంటూ బిడ్డల నిద్దర్ని పోషించుకుంటోంది.

మూడు రోజులనుంచి పట్టుకున్న తుఫానువల్ల అది గుడిసె విడిచి వచ్చేందుకు వీలుకాలేదు. బిడ్డలిద్దరితోపాటు చంద్రి కూడా ఆకలితో మల మల మాడి పోతూంది దానికీ సమయంలో ఊళ్లో కెళ్ళినా పట్టెడన్నం దొరకదని తెలుసు. తుఫాను సృష్టించిన అల్లకల్లోలంనుంచి సర్దుకోడానికి ప్రజలకు కొద్ది రోజులు పట్టవచ్చు.

ఎన్ని తుఫాను లొచ్చినా ఎన్ని అవాంతరాలు జరిగినా గుళ్లో దీపం వెలిగించకా తప్పదు. దేవునికి నైవేద్యంగా పొంగలి పెట్టకతప్పదు. ఆ ప్రసాదంతోనైనా ఈ రోజుకు తను తన బిడ్డలు ఆకలి తీర్చుకోవచ్చుని దాని ఆశ.

'పూజారి గారింకా రాలేదు. ఎప్పుడొస్తారో? పూజ చేసే వేళ దాటిపోతూంది. ఈ రోజుకు నైవేద్యం చేయకపోతే? హమ్మో'! ఒక్కసారిగా గుండెలమీద చేతులు వేసుకుంది చంద్రి. దాని ఆలోచనలు దానికే భయం కలిగించాయి.

మామూలు రోజుల్లో అయితే ఓ మాదిరిగా జనం గుడికి వస్తుంటారు. ఈ తుఫాను దెబ్బకు కొద్ది రోజులు గుడి మొహం జనం చూడరేమో?కనీసం కొబ్బరికాయ, అరటి పళ్ళతో నైవేద్యం చేసినా చాలు ఎలాగో ప్రాణం నిలుపుకుంటాం. ఆకలితో శోష వచ్చేలా వున్నది. అనుకుంటూ చుట్టూ చూసింది చంద్రి.

గుడిగోపురం చుట్టూ వివిధ భంగిమల్లో నగ్నంగా వున్న ఆడ మగ బొమ్మలు దానికి కనిపించాయి. ఎప్పుడూ అంత పరీక్షగా చూడకపోవడంతో దాని కంటపడలేదా బొమ్మలు అప్పటివరకు. ఒక్కసారిగా దానికి సిగ్గు, భయం, అసహ్యం కలిగాయి. గుళ్లో యిటువంటి బొమ్మలెందుకున్నాయో ఎంతాలోచించినా దాని మనస్సుకు అర్థం కాలేదు.

ఒక్కసారిగా చంద్రి వాస్తవంలోకి వచ్చింది బిడ్డలు ఏం చేస్తున్నారో ఆకలితో వెన్ను నంటిన



కడుపులకి అమ్మ అన్నం తెస్తుందని ఆత్రంగా ఎదురు చూస్తున్నారేమో? పెద్దాడికి కొంచెం ఓర్పు ఎక్కువే వాళ్ల నాన్నలా, కానీ చిన్నాడు ఆకలని ఏడుస్తున్నాడేమో? పూజారిగారింకా రాలేదు.

పూజారిగారు త్వరగా వస్తే బాగుండు ఆయనిచ్చే ప్రసాదం యింటికి తీసుకెళ్ళి బిడ్డలిద్దరికి తినిపించాలి.

లేని ఓపిక కూడ గట్టుకుని అరుగుమీంచి లేచి గుళ్లోకి నడిచింది చంద్రి.

కొంతమంది సాధువులు గంజాయిలాంటిది ఒకరి తరువాత ఒకరు పీల్చుకుంటూ మత్తులోకి జారుకుంటున్నారు. మరి కొందరు పేకాడుతున్నారు. మధ్య మధ్యలో బ్రాందిలాంటివి గ్లాసుల్లో పోసుకుని తాగుతున్నారు.

యిన్ని అమానుషాలు తన కంటి ఎదుటే జరుగుతాయని తెలిసికాబోలు దేవుడు హృదయంలేని శిలారూపుడై నిత్య చిద్విలాసుడైనాడు.

ఆలోచిస్తూ మంటపానికి ఆనుకుని శోషతో నిద్రలోకి జారింది చంద్రి.

* * *

పూజారిగారు కొట్టిన గంటకు చంద్రికి మెలకువ వచ్చింది.

నైవేద్యం అయిపోతుందేమో, అనుకుంటూ గబగబా గుళ్లోకి నడిచింది చంద్రి.

లోపల దేవుడి గదిలో పూజారి రామశాస్త్రిగారు హారతి పడుతూ మంత్రాలు ఉచ్చరిస్తున్నారు.

పూజారిగారు బాధగా నిట్టూర్చారు "చెయనీవె చంద్రి. వాళ్లను అడ్డుకునే ధైర్యం నాకులేదు. ఆ భగవంతుడే వాళ్లకు తగిన శిక్ష వేయాలి. గుడిక్రింద వున్న భూముల ఆదాయం యధేచ్ఛగా, దౌర్జన్యంగా తింటూ మా కడుపులను కొడుతున్న పెద్దవాళ్లనే యిదేం న్యాయం అని నిలదీయలేని నిస్సహాయుణ్ణి అయ్యాను. నేను చేయగలిగిందేమి లేదు."

"ఈ రోజు మీరిచ్చే ప్రసాదమే మా ప్రాణాల్ని నిలుపుతుంది పూజారిగారు దీనికోసం రెండుగంటలనుంచి కాచుకున్నాను." జాలిగా అంది చంద్రి.


పూజారిగారు చలించేరు "నువ్వేకాదు చంద్రి ఈ ప్రసాదంకోసం ఆలయంలో దేవుడే యిప్పటివరకు ఎదురు చూశాడు. రెండు రోజులనుంచి భోజనంలేని నా కుటుంబం ఆత్రంగా ఎదురు చూస్తుంటుంది. అడుగంటిన రెండు దోసిళ్ల బియ్యంతో ఈ రోజుకు

గుమ్మంలో నిలబడిన చంద్రిని చూసి ఆశ్చర్యంగా అడిగారు.

"ఈ ప్రసాదం తీసుకోండి పూజారిగారు. దైవంవంటి మీరు. మీ కుటుంబం ఆకలితో పస్తులుండి మీ రిచ్చిన ప్రసాదంతో మా కడుపులు నింపుకోలేము. పనిచేసో, యాచించో మా కడుపులు ఎలాగో నింపుకోగలం.

దేహి అన్నవాళ్లకు దానం చెయ్యడం తప్ప యాచించడం తెలీని మీకు నోటికందవలసిన ప్రసాదం తీసుకుని పాపం మూటగట్టుకోలేను. దయచేసి నా ప్రార్థనను తోసిపుచ్చక ఈ ప్రసాదం తీసుకోండి." అంటూ తనచేతిలోని ప్రసాదాన్ని రామశాస్త్రిగారి చేతిలో వదలి గబగబా తన గుడిసెవేపు వెళ్లిపోయింది చంద్రి.

కలో నిజమో తెలీని పరిస్థితి అయింది



చేతులు జోడించింది చంద్రి.

అరగంటకల్లా పూజ అయిపోయింది. పూజారిగారితో పాటు ప్రసాదం గిన్నె బయటకు వచ్చింది. అక్కడున్న అందరికి ప్రసాదంపెట్టి మిగిలిన మొత్తం దీనంగా అర్థిస్తున్న చంద్రికి యిచ్చారు.

"పూజారిగారు గుడి తలుపులు తెరచుకుని విధవపన్ను చేస్తున్నారండి" అంది చంద్రి. పూజారిగారిచ్చిన ప్రసాదం కళ్లకద్దుకుని మనస్సులోనే ఆయనకు నమస్కరించింది.

దేవుడికి నైవేద్యం పెళ్లబుచ్చాను. రేపుకి ఆ దేవుడే మార్గం చూపించాలి." ఆయనకంఠం ఏదో తెలియని బాధతో వణికింది.

చంద్రి నిలబడిపోయింది దానిలోని మానవత్వం చలనం తెచ్చుకుంది. కొద్ది క్షణాలు ఆలోచించింది అప్పటికే పూజారిగారు యింటికి వెళ్లిపోయారు.

చేతిలోని ప్రసాదం కట్టిన మూటను భద్రంగా పట్టుకుని గబగబా వెళ్లి పూజారిగారి యింటి తలుపు తట్టింది.

పూజారిగారు తలుపుతీశారు... ఏవిటే చంద్రి?"

రామశాస్త్రిగారికి అన్నీ తెలిసీ ఏమీ తెలియనట్లుండే దేవునికన్నా, ఏమీ తెలియక తనకున్న సంస్కారంతో ఎదుటివారి బాధలు పంచుకుందామనే గుణం కలిగిన చంద్రి ఆ క్షణంలో రామశాస్త్రిగారి దృష్టిలో దేవునికంటే ఎక్కువ స్థానం పొందింది

నీరు నిండిన కళ్ళకు దూరంగా గుడిసెవేపు వెళుతున్న చంద్రి మసక మసకగా కనిపించింది. రెండు చేతులెత్తి నమస్కరించాడు రామశాస్త్రి. □